తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
25 సెప్టెంబర్ 2025
పేజీలు : 12
Follow :



## పీఎం ఆవాస్ యోజన

# సర్వే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 24 జనంసాక్షి**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వే పై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకున్న కుటుంబాల నుండి ఎల్ (1) కేటగిరిలో ఉన్న వారి వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆన్లైన్ డాటా పూర్తి చేయాల్సి ఉంది. పంచాయతీ సెక్రెటరీలు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాల వివరాలు సేకరించి ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. వనపర్తి జిల్లాలో ఎల్ (1) కింద 39,643 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో కనీసం 27,205 కుటుంబాల వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉంది. ఇందులో ఇప్పటివరకు 33 శాతం మాత్రమే పూర్తి కావడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎదుల, పానగల్, పెబ్బేరు మండలాలు చివరి స్థానంలో ఉన్నాయని సంబంధిత మండల ఎంపీడీఓ, పంచాయతీ సెక్రెటరీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపోర్టు చేయడంలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారి చేయాల్సిందిగా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పూర్తి చేసి జియో ట్యాగింగ్ చేయడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీగా ప్రకటించడం జరిగిందన్నారు.

ప్రతి పంచాయతీ సెక్రెటరీ రోజుకు 30 గృహాలను సందర్శించి సర్వే చేసి జియో ట్యాగింగ్ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. నిర్లక్ష్యం చేసే వాళ్ళ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలని, గడువులోపల సర్వే పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. రేపటి నుండి రోజు వారిగా సర్వే రిపోర్టు పంపించాలని ఆదేశించారు .అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, పి.డి. హౌసింగ్ విటోభ, ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మత్స్య రవాణాకు స్థల పరిశీలన చేసిన కలెక్టర్

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 24 జనంసాక్షి :** వనపర్తి జిల్లాలో అంతర్జాతీయ మత్స్య రవాణా, ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థలం పరిశీలించారు. బుధవారం పెబ్బేరు మండలం వై షాకాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 163, 162, 143లో గల పది ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని తహసిల్దార్ మురళి చూపించారు. అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హెూల్ సేల్ మార్కెట్ యూనిట్ ను వనపర్తి జిల్లాకు మంజూరు కాగా అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకు ఏర్పాటు కొరకు పెబ్బేరు మండలం తోమాల పల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు. సర్వే నెంబర్ 104 లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లాభదాయకంగా ఉండే విధంగా అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్**

రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ షాపు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుకు ఇప్పటి వరకు వచ్చిన యూరియా ఎంత రైతులకు అమ్మిన వివరాలను రిజిస్టరు ద్వారా పరిశీలించారు. డి.ఎ.పి, పొటాషియం, ఇతర ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా అవసరం ఉన్న రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్‌లో ఎరువుల అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. పెబ్బేరు తహసిల్దార్ మురళి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**జడ్చర్ల, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):**


ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జడ్చర్ల మండలం మల్లె బోయిన్ పల్లి, మాచారం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. మల్లె బోయిన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 70 ఇండ్లు మంజూరు అయి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నట్లు అధికారులు వివరించారు.

# నాగర్ కర్నూల్ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా ఎన్. వెంకటేశ్వర్లు



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కి అడిషనల్ ఎస్పీగా 17వ తారీఖున కేటాయించినటువంటి 1995 బ్యాచ్‌కి చెందిన అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు బుధవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సమక్షంలో నాగర్ కర్నూల్ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

# భూత్‌పూర్ పట్టణాభివృద్ధికి రూ.16 కోట్లు





**భూత్పూర్ సెప్టెంబర్ 24(జనంసాక్షి):** భూత్పూర్ పట్టణాభివృద్ధికి రూ.16 కోట్ల నిధులు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని భూత్పూర్ మున్సిపాలిటీకి నిధుల వరద పారించారని, దీంతో పట్టణానికి మహర్దశ కలుగనుందన్నారు. పట్టణానికి వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.15 కోట్లు జిఓ 540 ద్వారా నిధులు మంజూరు కాగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా జంక్షన్ డెవ లప్మెంట్ కొరకు రూ.1 కోటి నిధులు మంజూరు అయినట్లు ఆయన వివరించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ మోసపూరిత మాటలతో కాలం గడిపారే తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అందరూ అభినందించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేయాలన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్**

**మక్తల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మక్తల్ ఎంపీడీవో కార్మాంయాలయం ముందు ధర్నా చేపట్టి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సంగం మండల అధ్యక్షులు నరసింహ అధ్యక్షత వహించగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, టిసిఐ జిల్లా కోశాధికారి కొలిమి రాములులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం రూ.19000లు వర్తింపజేయాలని ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు. సుప్రీం కోర్టు, హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాల న్నారు. పిఆర్సి కమిషన్ సూచించిన విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలు గా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలని అన్నారు. పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలి. కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నరేష, వెంకటయ్య, నర్సింలు, చంద్రయ్య, లక్ష్మి, మారుతి, ఆంజనేయులు, రాము, మల్లేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ వైపు అడుగులు వేస్తున్న యువకులు

**నర్వ సెప్టెంబర్24 (జనంసాక్షి):**

నర్వ మండల కేంద్రంలో జనసేన పార్టీ బలోపేతం దిశగా నర్వ మండలం అడుగుపెట్టిన మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ జనసేన,డాక్టర్ మణికంఠ గౌడ్, తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ అభిమానులు, పవన్ నాయకత్వం నీతి నిజాయితీ నాయకత్వ పటిమ దేశం పైన చూపిస్తున్న గౌరవం అన్ని మతాలను గౌరవిస్తూ హిందూమతాన్ని కాపాడుతూ సనాతన ధర్మ రక్షకుడుగా రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని అభివృద్ధి పథంలో నడవాలని తపన పడే వ్యక్తి కోసం జనసేన పార్టీలోకి సాయి కిరణ్ గౌడ్ చొరవతో స్వచందంగా జనసేన పార్టీలో చేరారు.నరసింహ నరేష్ రాము వెంకటేష్ భాస్కర్ ఎం రాము నర్సిములు చందు మహేష్ రాము డి మహేష్ తదితరులు పార్టీ కండువా వేసుకున్నారు,జనసేనపార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడారు. యువత పెద్ద ఎత్తున మక్తల్ నియోజక వర్గంలో జనసేన పార్టీలో చేరుతున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఇటు మక్తల్ నియోజకవర్గంలో కూడా జనసేనపార్టీ బలోపేతం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో రామన్ గౌడ్ గౌడి బాల్రాజ్ రెడ్డి భీమేష్ భీమషేణ పరుశురాం ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.







# గణప సముద్రం భూ బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఖిల్లా రైతులకు ఇచ్చిన హామీలను నిల బెట్టుకోవాలి**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య**




**ఖిల్లా ఘనపురం, సెప్టంబర్ 24, (జనం సాక్షి) :**

ఖిల్లా ఘనపురం గణప సముద్రం భూ బాధితులకు ఎకరాకు ఇరవై లక్షల ను ప్రభుత్వం చెల్లించాలని ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి నిలబెట్టుకోని రైతులకు అండగా నిలవాలని వివరాలకు వెళితే మండల కేంద్రంలోని స్థానిక పత్రికేయుల భవనంలో బిఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ముఖ్య అతిథిగా మండల అధ్య క్షులు పాల్గొని మాట్లాడుతూ ఘనపురం భూ బాధితులను నమ్మించి మో సం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అవసరం ఉన్న పుడు ఒకలాగా అవసరం తిరక ఒకలాగా వ్యవహరించి గణప సముద్రం భూ బాధితులకు అండగా ఉండవలసిన నాయకులు రైతులకు మాయ మాటలు చెప్పుకొస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. గణప సముద్రం చెరువు అరు వందల ఎకరాల పై చిలుకు ఎకరాలు మొత్తం పట్టా భూములే తూముతో సహా ప్రస్తుత ఉన్న చెరువు నీళ్ల ద్వారా సాగు చేసుకుంటే దాదాపు రెండు వేల ఎకరాలకు నీళ్లు అందుతున్నాయి , రిజర్వాయర్ గా చేసి చెరువు కట్టాను పెంచడం ద్వారా 0.5 తో యం సి సాగు నీటిని నిల్వ చేసుకువచ్చు దాదాపు 5వెల ఎకరాలకు సాగు నీరు అందించచవచ్చు అనే మంచి ఆలోచనతోని గత ప్రభుత్వం మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి గణప సముద్రం రిజర్వాయర్ అనుమతులను తీసుకువచ్చి పనులను ప్రారంభించారు. భూమిని కోల్పోతున్న రైతులకు ప్రతి ఎకరాకు దాదాపు 12 లక్షల వరకు నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని కాని ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి గణప సముద్రంలో రిజర్వాయర్ లో భూమి ని కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షలు ఇస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రస్తుతం 12,60 వేలు మాత్రమే ఎకరాకు ఇస్తామని చేతులు దులుపుజుంటున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని అధికారం లోకి రావడం కోసం రైతులను మభ్యపెట్టారని అన్నారు. ఘనపురం రైతులపై చిత్త శుద్ధి ఉంటే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూమిని కోల్పోతున్న రైతులకు మాయ మాటలు చెప్పి 12,60 వేల వరకే ఇస్తామని సంతకలు చేపించారని అన్నారు. కొడంగల్‌లో ఓ రిజర్వర్‌లో అక్కడి రైతులకు రూ.20 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది కాని ఘనపురం రైతులకు ఎందుకు రూ.20 లక్షలు ఎకరాకు ఇవ్వడం లేదు భూమిని కోల్పోతున్న ప్రతి రైతుకు రూ.20 లక్షలు ఎకరాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ దంపతులు

**- జోగులాంబ రైల్వే హాల్ట్ వద్ద ప్రతి రైలు ఆగాలని ఎంపీకి వినతి**



**మానవపాడు, సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**

కేంద్రం నిధులతో అలంపూర్ శక్తి పీఠాన్ని అభివృద్ధి చేస్తామని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం జోగులాంబ దేవిని డీకే అరుణ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. జోగులాంబ ఆలయ అభివృద్ధికి ప్రసాద్ స్కీం ద్వారా ఇప్పటికే కేంద్రం నిధులు విడుదల చేసిందన్నారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు. ఇంకా అవసరమైన నిధుల కోసం కృషి చేస్తామని తెలిపారు. మరియు ఈ సందర్భంగా అలంపూర్ లోను ఐదో శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జోగులాంబ రైల్వే హార్ట్ వద్ద ప్రతి రైలు ఆగేలా చూడాలని ఆలయపాలక మండలి కమిటీ సభ్యులు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణకు వినతిపత్రాన్ని అందించారు. అదేవిధంగా ఈ మార్గం గుండా వెళ్లే ఒక రైలుకు జోగులాంబ ఎక్స్ప్రెస్ అని నామకరణం చేయాల ని కోరుతూ మరో వినతి పత్రాన్ని ఆమెకు సమర్పించారు. ఈ సందర్భ ంగా ముందుగా వారికి ఈవో దీప్తి అధ్యక్షతన వారికి పూర్ణకుంభం స్వాగతం తో పలికి, పూలమాల శాలువ తో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీరంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో**

## స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**

ఆరోగ్య మహిళ శక్తివంతమైన కార్యక్రమం సందర్భంగా శ్రీరంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజున జిల్లా చర్మ వైద్య నిపుణులు డాక్టర్ దీప్తి మండలంలో చర్మ సమస్య తో బాధ పడుతున్న అటు వంటి 28 మందికి పరీక్షించి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలొ పీహెచ్సీ డాక్టర్ రాములు, హెల్త్ సుప్రవైజర్ లక్ష్మి రెడ్డి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో భాగంగ తేది:26-09-2025 మానసిక వైద్య నిపుణులు క్యాంపు శ్రీరంగాపూర్ పిహెచ్సి నందు 10 గంటల




నుండి ఒంటిగంట వరకు అందుబాటులో ఉంటు న్నారు. కావున మానసిక సమస్యతోబాధపడుతున్నటువంటి ప్రజలకు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్ సిమెడికల్ డాక్టర్ రాములు మండల ప్రజలను కోరారు.

## వైన్స్ షాపులలో గౌడ్‌లకు 25% కేటాయించాలి

**- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్**



**మక్తల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**

: తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో గౌడ గీత కార్మికులకు వైన్స్ షాపులలో గత ప్రభుత్వం కేటాయించిన 15% షాపులను 25%కు పెంచి కేటాయి స్తామని ఇచ్చిన మా ట ప్రకారం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని, షాపులను వ్యక్తులకు కాకుండా గౌడ గీత సొసైటీలకు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన గీత కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం ప్రమాదవశాత్తు తాటి చెట్ల పైనుండి కిందపడి మృతి చెందిన, గాయపడిన 710 కుటుంబా లకు 12 కోట్ల ఎనిమిది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియాలు మంజూరై రావాల్సి ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల బాధిత గీత కార్మిక కుటుంబాలు చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. గీత సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని కేటాయించి నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమలను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించా లని మహేష్ గౌడ్ కోరారు. ఈ సమావేశం లో గౌడ సంఘం నాయకులు నారాయణ గౌ డ్, వెంకప్ప గౌడ్, రవి గౌడ్, నరసింహ గౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్పిఎస్సి నూతన సభ్యుడు లక్ష్మీకాంత్ రాథోడ్‌కు సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(జనం సాక్షి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన సభ్యుడుగా ఎంపికైన ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్‌ను బుధవారం నారాయణపేట జిల్లా వాసులు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అప్పక్ పల్లికి చెందిన తెలంగాణ కమర్షియల్ ట్యాక్సెస్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంగాలి వెంకటయ్య నేతృత్వంలో తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం (పిఈటిఏ టీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు కథలప్ప, టియు డబ్ల్యు ఐజేయు జిల్లా అధ్యక్షులు కే.నారాయణరెడ్డి, జిల్లా ఎడ్యుకేషన్ కన్వీనర్ రాజేష్ కుమార్, పిఈటి పారిజాతలు హైదరాబాద్ నగరంలోని డాక్టర్ అంబేద్కర్ సచివాలయ ప్రాంగణంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి, బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ బంగాలి వెంకటయ్య మాటాడుతూ.. పరిశోధన, అకాడమిక రంగంలో విశేష ప్రతిభ కనబరచి 21పీ హెచ్‌డీలు, 8 ఎం.ఫిల్.లు పూర్తి చేయడం అభినందనీయమన్నారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో వందకు పైగా పరిశోధన వ్యాసాలు, 9 పుస్తకాలు ప్రచురించడమే కాకుండా, అకాడమిక్, పరిశోధనా రంగాలలో 24 దేశాలను సందర్శించి, హాకీ లెజెండరీ మేజర్ ధ్యాన్ చంద్ మెమోరియల్ అవార్డును అందుకోవడం దేశానికి గర్వకారణమన్నారు.నారాయణపేట జిల్లా వాసిగా పుట్టి పాలమూరు విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతిగా, ఉస్మానియా, శాతవాహన విశ్వవిద్యాలయాలలో విద్యా ఫ్యాకల్టీ డీన్, నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతిగా, విశ్వవిద్యాలయాల క్రీడల కార్యదర్శిగా ఎన్నో విశిష్టమైన సేవలంది ంచారాని ఆయన సేవలను కొనియాడారు. తాజాగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యునిగా నియమితులు కావడం జిల్లా వాసులుగా ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు పొంది రాష్ట్రానికి ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు.



## శక్తి పీఠంలో అన్నపూర్ణదేవి రూపంలో అమ్మవారు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(జనం సాక్షి):** నారాయణపేట శక్తి పీఠం ఆధ్వర్యంలో మూడో రోజు శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. శక్తి పీఠంలో శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు శ్రీ అన్నపూర్ణా దేవిగా అమ్మవారు దర్శనమిచ్చినిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ గాయత్రీ దేవికి అష్టోత్తర శతనామాలతో కుంకుమా ర్చన నిర్వహించారు. అనంత రం అన్నపూర్ణ హెూమం జరిపారు. ఈ హెూమంలో దూడం అనిత సురేష్ దంపతులు,తెలుగు సీరియల్ నటి ఉషశ్రీ పాల్గొన్నారు. పూజా క్రతువులు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ప్రముఖ కృష్ణ యజుర్వేద స్మార్త పండితు లైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి మార్గదర్శనములో జరిగాయి. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మూడో రోజు ఉత్సవాల్లో భక్తులు అశేషంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి హిందూ పండగలంటే వ్యాపారమా..?

- హిందువుల పండుగలే లక్ష్యంగా ఆర్టీసీ దోపిడీ
- ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండుగలనే లక్ష్యంగా చేసుకుని ఆర్టీసి చార్జీల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తు వ్యాపారం చేస్తున్నదని నారాయణపేట జిల్లా ఓబీసీ మోర్చ నాయకుడు బాల్ రాజ్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. స్పెషల్ బస్సుల పేరుతో 50 శాతం పైగా బస్ చార్జీల పెంచిందని, పాత జీవోల ప్రకారమే పెంచుతున్న మంటూ అసంబద్ధ వాదనలు చేయడం విడ్డూరమని అన్నారు. పండుగల సమయంలో ప్రయాణి కుల సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు నడపడం ప్రభుత్వ బాధ్యత కాదా అని ప్రశ్నించారు. టీజీఎస్ ఆర్టీసీ వితండ వాదానికి స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచుల బతుకమ్మ పండుగను భారంగా మార్చిందని అన్నారు. హిందూ పండు గలున్న ప్రతీ సారి ఆర్టీసీ స్పెషల్ సర్వీసుల పేరుతో 50 శాతం పైగా చార్జీలు పెంచడం దుర్మార్గపు చర్య అని గతంలోను బిఆర్ఎస్ ప్రభుత్వం హిందూ పండగల సమయంలో ఆర్టీసీ చార్జీలు పెంచింది అని అన్నారు. కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలు హిందూ వ్యతిరేక పార్టీలను ప్రజలు గుర్తించాలని కోరారు.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులు ధర్నా




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(జనం సాక్షి):** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నారాయణపేట మండల పరిషత్ కార్యాల యం ముందు కార్మికులు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ఎంపీడీవో సుదర్శన్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రాజు, వెంకటయ్య, కృష్ణ య్య, భీమ్ శప్ప, అశోక్, సాయిబాబా, మల్లేష్, గోపాల్ నాయక్, సిద్ది లక్ష్మి, లక్ష్మమ్మ, కథలప్ప, మహేష్, శంకర్, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**రాజాపూర్, సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ముడా నిధులు 22 లక్షలతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు ప్రారంభించడం జరిగింది. ప్రజా ప్రభుత్వంలో 20 నెలల కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రగతి పతంలో నడిపిస్తున్న జననాయకుడికి మల్లేపల్లి గ్రామ ప్రజలు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాలానగర్ ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, విస్తావత్ శ్రీనివాసులు నాయక్ , వెంకటేష్ నాయక్ , కావలి శివకుమార్ , అశోక్ ,గణేష్ నాయక్ ,మంజు నాయక్ , రాజేష్ , శ్రీనివాసులు, లింగం, శేఖర్, యాదగిరి, శేఖర్, శంకరయ్య, గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**నర్వ సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** నర్వ మండల పరిధిలో గల పెద్దకడమూర్ గ్రామంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగు పెద్దన్నకు 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు పి.జగన్మోహన్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు తెలుగు పెద్దన్నకు ఇవ్వడం జరిగింది. మా ఆర్థిక పరిస్థితి బాగోలేని సమయంలో మంత్రి వాకిటి శ్రీహరి వెంటనే స్పందించి మా ఆసుపత్రి ఖర్చులకు సరిపడా రూపాయలు చెక్కుద్వారా ఇచ్చినందుకు తెలుగు పెద్దన్న మంత్రికి కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని మండల గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జీ.శ్రీనివాస్ రెడ్డి,ఎస్.రామన్ గౌడ్ వి నారాయణ,రాజు గౌడ్ పాల్గొన్నారు





## గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(జనం సాక్షి):** నారాయణపేట మండలం,పట్టణంలో బుధవారం బిఆర్ఎస్ నాయకుల గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెవుల మల్లేష్ నూతన గృహ ప్రవేశానికి అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగిటి వెంకటేష్ నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్ర మంలో మాజీ ఎంపిపి. అమ్మకోల్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు కాకర్ల నారాయణమ్మ భీమయ్య,జెంగిటి గురులింగప్ప,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వేపూర్ రాములు సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన పోక్సో పిపి

**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 24(జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా ఫోక్సో ప్రత్యేక కోర్టుకు నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితు లైన బి.ప్రభాకర్ బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన పిపిని ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు. భవిష్య త్తులో జిల్లాలోని ఫోక్సో కేసుల విచారణలో పోలీసులు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వేగవంతమైన న్యాయం అందించేందుకు అవసరమైన సహకారం అందించనున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ ప్రాసిక్యూషన్ విభాగం మధ్య సమన్వయం ద్వారా చిన్నారు లపై నేరాల నిరోధం బాధితు లకు న్యాయం అందించ డంలో కృషి చేయాలని తెలిపారు.

## పలు రైస్ మిల్లు ఆకస్మికతనికి పౌర సరఫరాల శాఖ, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్




**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 24(జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలంలో పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆయన వెంట జిల్లా మేనేజర్ (సివిస్) శ్రీ జగన్మోహన్, డీసీఎస్ఓ శ్రీ కాశీ విశ్వనాథ్, ఎంఆర్ఓ శ్రీ రాజు, డీటీ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు పాల్గొన్నారు. ఖరీఫ్ 2024-2025 మరియు రబీ 2024-2025 సీజన్‌లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీని వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మిల్లుల యజమానులను ఆదేశించారు. అల్ అజీజ్ నాగరాల రైస్ మిల్లు, లక్ష్మీ వారాహి రైస్ మిల్లు, లక్ష్మీ నరసింహ రైస్ మిల్లులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులలో నిల్వ ఉన్న వేలం ధాన్యం ప్రాణాలిక పాడి వివరాలను కూడా తనిఖీ చేశారు. మిల్లు యజమానులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సీఎంఆర్‌ను పౌర సరఫరాల సంస్థకు అప్పగించాలని ఆదేశించారు. ఈ తనిఖీలు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియలో జాప్యాన్ని నివారించడానికి మరియు రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఉద్దేశించబడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి మిల్లర్లు సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో వాసవి మాత

**మల్లకల్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**



దసరా నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి రవి చైతన్య ప్రద్యుమ్నలు విశేష పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన చేశారు. బుధవారం పూజా దాతలు గుబ్బా వెంకటేష్ అండ్ సన్స్ నీలిపల్లి శేషయ్య అండ్ సన్స్, ఎల్కూరు కట్ట కృష్ణయ్య అండ్ సన్స్, బిజ్వారం గనకల్ నాగయ్య అండ్ సన్స్ దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీని సందర్శన అమెరికా బింగామ్టన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. సంగ్వాన్ యూన్





**నర్సాపూర్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**

అమెరికా బింగామ్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డా. సంగ్వాన్ యూన్ బుధవారం నాడు బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) నర్సాపూర్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, అధ్యాపకులకు "భవిష్యత్తును శక్తివంతం చేయడం: తదుపరి తరం డేటా కేంద్రాల కోసం ఇంజినీరింగ్ ఆవిష్కరణ" అనే అంశంపై విశ్లేషణాత్మకంగా ఉపన్యాసం అందించారు. భవిష్యత్తులో డేటా కేంద్రాల అభివృద్ధిలో ఇంజినీరింగ్ ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరిస్తూ, సాంకేతిక అభివృద్ధిలో విద్యా ర్థుల పాత్రను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డా. సంగ్వాన్ యూన్ బింగామ్టన్ విశ్వవిద్యాలయం తో పరిశోధన సహకార అవకాశాలు, అలాగే 3.5 1.5 కార్యక్రమం ద్వారా ఉన్నత విద్యా అవకాశాలను వివరించారు. అమెరికాలో మాస్టర్స్ చదవదలచిన విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారికి మార్గనిర్దేశం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్, పరిశ్రమ సంబంధాల డైరెక్టర్ పరుచూరి సతీష్ చంద్ర, జిసాక్ నుండి శ్రీమతి కె. ప్రణీత, పరిశోధన, అభివృద్ధి విభాగ డీన్ డా. రాజు ఏడ్ల, పరిశ్రమ సంబంధాల విభాగం నుండి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ విభాగాధి పతులు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సంజీవ్ రెడ్డి, కళాశాల నిర్వాహక అధికారి శ్రీ బాపిరాజు, టి.ఎల్.ఎన్. సురేష్, పరిపాలనా అధికారులు పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**మక్తల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని లలితా దేవి అలంకరణలో అలంకరించి శేష వాహనంపై ఊరేగించారు. అంతకు ముందు అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన చేపట్టి బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అష్టలక్ష్మి అవతారాల్లో శిరీష, వద్యాట్ సుజాత, అగ్గర్ రేఖ, కీర్తి, నిర్మల, కావ్య, పార్వతి, దీక్షిత చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం కల్వాల్ ప్రసన్న బృందం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి భక్తి గీతం, దీపాలతో చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్ గుప్తా, చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, మనసాని వెంకటేష్, భాస్కర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో కల్తీ లేదు

**- జిల్లా సివిల్ సప్లై అధి కారి నిత్యానందం**



**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :**

చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లిలో ఉన్న హిందుస్థాన్ పెట్రోల్ బంకులో గత రెండు, మూడు, రోజుల నుండి పెట్రోల్‌లో నీళ్లు కలుస్తున్నాయని వాహనదారులు పెట్రోల్ బంకులోని సిబ్బందితో వాగ్వివాదం చేసుకుంటున్నారు. కాగా దీంతో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానందం పెట్రోల్ బంకును బుధవారం పరిశీలించి పెట్రోల్‌లో నీటి చుక్కలు గానీ, వేరే ఏవి కల్తీ లేవని అధికారి అన్నారు. తూనికల కొలతలుకూడా సరిగా ఉన్నాయని అన్నారు. పెట్రోల్ బంకు చుట్టూ చెట్లు లేవని, బాత్రూంలు మినరల్ వాటర్, ఉండాలని ఓనర్ సత్యనారాయణ, మేనేజర్ ఇజ్రాయిల్ కు, సూచించారు అసిస్టెంట్ అధికారి ఎండి అబ్దుల్‌ని సిబ్బంది నాగరాజు, రాజు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ ప్రభుత్వ కాలేజీలో ప్రెషర్స్ డే

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**




శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాగత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరము విద్యార్థులు రెండవ సంవత్సరము విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం వారిని పువ్వుల వర్షంతో ఆహ్వానించారు. మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థులు కళాశాలలోని వసతులను సదుపాయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈ జె మోసెస్ మాట్లాడుతూ కళాశాల కల్పిస్తున్న మధ్యాహ్న భోజనం దాతలు సహాయ సహ కారంతో విద్యార్థులకు అభ్యున్నతికి ఉపయోగించుకుని అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని మంచి మార్కులతో అత్యుత్తమ ఫలితాలు తీసుకురావాల కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను కోరారు. తదానంతరం సహపంక్తి భోజనంతో అనంతరం విద్యార్థుల్లో నృత్యం పాటలతో కేరింతలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ ఈజె మోసెస్, సిబ్బంది జే కురుమూర్తి, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో వెనుకకు

**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గవినోళ్ల రాధమ్మ**



**మక్తల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధిలో వెనుకకు, తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రజాపాలన లోనే జరిగిందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గవినోళ్ల రాధమ్మ, ఎక్స్ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్ తెలిపారు. బుధవారం మక్తల్ పట్టణంలోని మార్కెట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా రాజీవ్ బీమా లిఫ్ట్ ఇరిగేషన్ లో సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా సంగంబండ రాయిని పలగొట్టడానికి చేతకాని వాళ్లు ఈరోజు మంత్రి వాకిటి శ్రీహరి పై ప్రజా పాలన ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రం లో, మక్తల్ నియోజకవర్గం లో ప్రస్తుతం ప్రజా పాలనలో ఎక్కువ మొత్తం లో యూరియా ను సరఫరా చెయ్యడం జరిగిందని తెలిపారు. మక్తల్ నియోజకవర్గం లో గత ప్రభుత్వం కన్నా ఎక్కువ యూరియా ను పంపిణి చెయ్యడం జరిగిందని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి అధికారులతో మాట్లాడి ఇంకా పెద్ద మొత్తం లో యూరియా తెప్పించుచున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగరాదని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి రైతులకు సంబందించిన ప్రతి విషయం సంబంధిత మంత్రులతో మాట్లాడి సమస్యలను పరిష్కారిస్తున్నారు. ప్రజలను, రైతులను అయోమయానికి గురి చేసి రాజకీయ పబ్బం కోసం జిమ్మిక్కులు చేస్తే నమ్మే పరిస్తుతులో లేరని తెలియజేశారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అభివృద్ధి కొరకు ప్రజా పాలన ప్రభుత్వానికి మంత్రి వాకిటి శ్రీహరి కి సహకరిస్తే బాగుందని లేదంటే మీరు తవ్వుకున్నా గుంతలో మిరే పడతారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డంపల్లి హనుమంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసులు, షాలం బిన్ ఉమర్ బస్రవి, మొహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ భక్తులకు ఆర్థిక సహాయం అందించిన పాన్సవ్ నరేష్

**రాజాపూర్, సెప్టెంబర్ 24(జనంసాక్షి):** మండల పరిధిలోని సింగమ్మగూడ ఉమ్మడి గ్రామ పంచాయతీలో గల కేశ్యా తాండలో యువకులు బుధవారం శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగమ్మ గూడ కు చెందిన పాన్సవ్ నరేష్ నాయక్ సేవాలాల్ మాలదారులకు, తనవంతు సాయంగా 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మాలదారులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు



**మక్తల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా మక్తల్ టౌన్, బస్టాండ్‌లో దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆస్తిరక్షణ, దొంగతనాల నివారణ లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. బుధవారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరిలు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్‌తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అధికారులు మా వైపు చూడరా?

**- విరిగిన బతుకమ్మ విగ్రహం- పట్టించుకోని అధికారులు**



**సదాశివపేట సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**
పట్టణం లోని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పిన బతుకమ్మ విగ్రహం చేయి విరిగిపోయిన అధికారులు పట్టించు కోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబిం బంగా పిలిచే బతుకమ్మ పండుగ వేళ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని చెబుతున్న,అధికారులు పట్టించు కోకపోవడం గమనార్థం. బతుకమ్మ పండుగకు ప్రతికగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం అధికారుల పరిరక్షణ లేక రంగు తేలిపోయి పూర్తిగా పాడైపోయింది. ప్రత్యేకించి స్త్రీలు బతుకమ్మను మోసుకెళ్తున్న ఆకృతిలో తీర్చిదిద్దిన ఈ విగ్రహం అసలు అందం కోల్పోయింది. బతుకమ్మ పండుగకు ప్రతికగా నిలిచే విగ్రహాన్ని వెంటనే అధికారులు మరమ్మతులు చేసి, తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన కంఠా రెడ్డి తిరుపతి రెడ్డి



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**
మండలంలోని జంగరాయ్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి తల్లి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే. కొండల్ రెడ్డి, కసిరెడ్డి మాణిక్ రెడ్డి, రామాయంపేట మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్యామ్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, మండల చిన్న శంకరంపేట మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, చిన్న శంకరంపేట మాజీ సర్పంచులు ప్రభాకర్, పోచయ్య, ఎంపీటీసీలు ప్రసాద్ గౌడ్, మాడూరి చంద్రమోహన్ గౌడ్, జగదీశ్వర్, ముజీబ్, నహీం, మరియు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా బ్రమరాంబికా దేవి





**అమీన్పూర్, సెప్టెంబర్ 24, (జనం సాక్షి)**
అమీన్పూర్ మండల పరిధిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భ్రమరాంబికా దేవి అన్నపూర్ణ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమం నిర్వహించారు. భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ ఫీల్డ్ కాలనీలో ప్రత్యేకంగా పూలతో అమ్మవారిని అలంకరించారు. మండల పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బగలముఖి శక్తి పీఠంలో సుహాసిని రెడ్డి ప్రత్యేక పూజలు



**శివ్వంపేట సెప్టెంబర్ 24 జనంసాక్షి :** మండల కేంద్రమైన శివ్వంపేటలో వెలసిన బగలాముఖి శక్తిపీఠంలో కొలువైన అమ్మవారినీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు బండారి గంగాధర్ లు పార్టీ నాయకులతో భగలాముఖి అమ్మవారినీ దర్శించుకొని ఫీఠంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బగలాముఖి ట్రస్ట్ చైర్మన్, ఉపసాకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ అమ్మవారికి అర్చన, అభిషేకం, హరిద్రార్చన వంటి ప్రత్యేక పూజలు చేపట్టారు. అతర్వాత సుహాసిని రెడ్డి, ఆంజనేయులు గౌడ్, బండారి గంగాధర్ లను అమ్మవారి శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నాయకులు మన్నే శ్రీనివాస్, నరేష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## వెల్దండలో పిడిఎస్‌యు మండల కమిటీ ఎన్నిక

**వెల్దండ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
బుధవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వెల్దండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ వెల్దండ మండల కమిటీని ప్రకటించడం జరిగింది. వెల్దండ మండల పిడిఎస్‌యు అధ్యక్షుడిగా ఆంజనేయులు (వెల్దండ) ప్రధాన కార్యదర్శిగా సాయి శృతి (ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని), ఉపాధ్యక్షుడిగా శివ (చల్లపల్లి), సహాయ కార్యదర్శిగా శ్రీకాంత్, కమిటీ సభ్యులుగా పవన్ అభిరామ్, చందన, పల్లవి, సుస్మిత దుర్గ శైలజ సింధు, భూదేవి అనూషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు




**గట్టు, సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కే ఎస్ డి రాజు ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కె.ఎస్.డి రాజు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం 1969సం"లోప్రారంభించబడిందని సంఘ సేవ విద్యార్థుల బాధ్యత అని ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతాలక్షణం అని పరస్పర సహకారం పరోపకారం అనేవి సంఘ సేవలో భాగమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కె.ఎస్.డి రాజు,లెక్చరర్స్ శ్రీదేవి, అయేషా, రాఘవేంద్ర, జయరాజ్, మహేష్, భరత్, సుప్రజ, మరియు నాన్ టీచింగ్ సిబ్బంది మోహన్, నరసింహ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలసిన కాంగ్రెస్ నాయకులు

**ఖిల్లా ఘనపురం 24, సెప్టెంబర్ (జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ఆగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మున్నూరు జయకర్ బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి కార్యాలయంలో ఆయనను కలిసి ఆగారం గ్రామ అభివృద్ధి గురించి వివరించారు, అనంతరం మున్నూరు జయకర్ మాట్లాడుతూ ఆగారం గ్రామంలో జరగబోయే అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో సుదీర్ఘంగా మాట్లాడడటం జరిగిందని మంచి ప్రణాళికతో గ్రామాన్ని అవివృద్ధిలో తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మాటిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు జయకర్ ,తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయి చరణ్ రెడ్డి, మున్నూరు రవి తదితరులు ఉన్నారు.



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ**

**వెల్దండ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిది దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పడుతుందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ అన్నారు. వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ తునికిబండ తండా కు చెందిన వద్యావత్ రాములు నాయక్‌కు సీఎంఆర్ఎఫ్ క్రింద మంజూరు అయినా 24,000 /- వేల రూపాయల చెక్కును బుధవారం బాధితునికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రోగికి అత్యవసర సమయంలో ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వెంటనే



మంజూరు అయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రటి లక్ష్మారెడ్డి, వరికుప్పల ఆంజనేయులు,నెంట శ్రీను, సేవ్య నాయక్, ప్రవీణ్ నాయక్,రవినాయక్, బాలునాయక్, రమేష్ నాయక్, హర్యానాయక్,దేవ్ సింగ్,కేశ్యనాయక్,కాటిక రాములు, బాలయ్య, మాడ్గుల వెంకటయ్య,శివ ధనుసు, హరిలాల్ నాయక్, తిరుపతినాయక్,సుధాకర్, వెంకటేష్, అనిల్ కుమార్, అజార్,విజయ్, గన్,శివ,ప్రకాష్, ప్రశాంత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో జిఎస్టి ఫెస్టివల్ మేళా



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**
జిఎస్టి తగ్గింపు పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం గద్వాలలో ఎంపీ డి. కె.అరుణ క్షేత్రస్థాయిలో పర్యటించారు. పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గద్వాలలోని మారుతీ షో రూమ్, బజాజ్ బైక్ షోరూమ్, ఎలక్ట్రికల్ షో రూమ్ లను సందర్శించిన ఎంపీ డి.కె. అరుణ, బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె స్నిగ్ధారెడ్డి. జీఎస్టీ స్లాబ్‌ల తగ్గింపుతో తమ అమ్మకాలు రెట్టింపయ్యా యని హర్షం వ్యక్తం చేస్తున్న వ్యాపారులు,ధరల తగ్గడంతో తమ కలలు వాహనాలు కొనుగోలు చేసుకోగలుగుతున్నామంటున్న పేద మధ్య తరగతి ప్రజలు, థాంక్యూ మోడీ జీ,ప్రధాని మోడీ జిఎస్టి స్లాబ్‌ల తగ్గింపు నిర్ణయం నిజంగా పేద మధ్య తరగతి ప్రజలకు వరం అని ,ఇదే మాకు నిజమైన దసరా పండుగ అని సంతోషం, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకున్న జిఎస్టి స్లాబ్ ల తగ్గింపుతో మాకు వారం ముందే దసరా పండుగ వచ్చినంత సంతోషంగా ఉందంటున్న సామాన్యులు, ఈ సందర్భంగా ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్న జనం,మోడీ మేలు మేము ఎన్నటికీ మరిచిపోలేమని స్పష్టం అని డీకే అరుణ అన్నారు. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,జిల్లా ట్రెజరర్ రామ చంద్ర రెడ్డి,అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అనసూయ హానిమి రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్ ఉన్నారు.

## బిజేపీ మండల నూతన కమిటీ ఎన్నిక



**వెల్దండ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో నూతనంగా బిజెపి కమిటీ వేసి ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులు సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్ జిల్లా ఫోక్ పర్సన్ గుద్దేటి రామస్వామి సమక్షంలో కమిటీ వేశారు. మండల మండల అధ్యక్షునిగా కురుమిద్దె యాదగిరి మరియు మండల జర్నల్ సెక్రెటరీ 1) కంఠం రవికుమార్ 2) మట్ట విష్ణు గౌడ్ మండల ఉపాధ్యక్షులు 1) పబ్బు లక్ష్మి 2) కంఠం శివప్రసాద్ 3) గంగోజి రాజు చారి 4) జి పెద్దయ్య గౌడ్ మండల సెక్రెటరీ గా1) అరుణ్ 2) కే లక్ష్మి 3) జంగయ్య గౌడ్ 4) శారదమ్మ మరియు మండల ట్రెజరీ 1) మధుసూదన్ రెడ్డి మండల మెంబర్స్ 1) పర్వతాలు యాదవ్ 2) జి చెన్నయ్య 3) సిహెచ్ కృష్ణ 4) డి రామ్ రెడ్డి 5) సిహెచ్ ప్రసాద్ 6) మొగిలి యాదగిరి 7) ఉప్పలము ని కృష్ణ 8) బి బాలస్వామి బాదేపల్లి కొండల్, పెద్దయ్య, దేవేందర్, దేవేందర్ రెడ్డి ,పరమేష్, శ్రీశైలం, ఉడుత రాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

# సంఘటితంతోనే ఐక్యత బలం

**ఆచార్య నరేంద్ర**



**తూప్రాన్ సెప్టెంబర్ 24(జనం సాక్షి):**
కులమతాలకు అతీతంగా సంఘటితంతోనే ఐక్యత బలం చేకూరుతుందని ధర్మ జాగరాన్ ప్రముఖ ఆచార్య నరేంద్ర జి పేర్కొన్నారు. బుధవారం తూప్రాన్‌లోని ఆర్యవైశ్య భవన్లో సామాజిక సమ రసత కార్యక్రమాన్ని దుర్గాభవాని సేవాసపతి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా ధర్మజాగరణ్ ప్రముఖ ఆచార్య నరేంద్రజీ, స్వామీజీలు సేవా సమితి నిర్వాహకులు అశోక్ గౌడ్ మామిడి వెంకటేష్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. హిందు వులందరూ సంస్కృతి సంప్రదాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కుల మతాలకు అతీతంగా హిందూ ధర్మం వైపే పయనించాలని చిన్నతనం నుండే క్రమశిక్షణ భావాలను విద్యార్థుల్లో నింపాలని కొన్ని వేల సంవత్సరాల ఘన చరిత్ర గల శాస్త్రాలు పురాణాలు అందరికీ తెలియజేయాలని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల అధ్యక్షులు కుమార్ పల్లెర్ల బాలేష్ కొప్పురి శ్రీనివాస్ చెలిమెల రఘుపతి, శ్రీ విద్యాసాగర్, వెంకటేష్ యాదవ్ బండెల నరేష్ వెంకట్ చారి జంగం రాములు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## తుళ్ల వీరేందర్ గౌడ్‌ను కలసిన దివాకర్ గౌడ్

**ఉర్కొండ సెప్టెంబర్ 24, (జనం సాక్షి)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తుళ్ల వీరేందర్ గౌడ్ ను బీజేపీ యువ నాయకులు



బొల్లం దివాకర్ గౌడ్ బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాల యంలోని ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరేందర్ గౌడ్ మాట్లాడు తూ రాష్ట్ర స్థాయిలో పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు.

# దుర్గామాత, అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనం

**అన్నపూర్ణాదేవిగా శ్రీ బంగారు మైసమ్మ దేవత**



**జడ్చర్ల, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** అన్నపూర్ణే సదాపూర్ణే శంకర అంటూ భక్తులు శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 3వ రోజు బుధవారం శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతను అన్నపూర్ణ దేవిగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించారు. పూజా కార్యక్రమంలో భక్తులు పోల శ్రీనివాసులు అరుణమ్మ దంపతులు, పరిగి దామోదర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, గుండు చంద్రశేఖర్, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక దంపతులు, యాదగిరి, గోనెల నరేష్ రాఘవేణి దంపతులు, నాగరాజు, మహిళా భక్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**గాయత్రీ దేవిగా వాసవి మాత**
**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 24(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సాయి బాలాజీ సిండికేట్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాతను గాయత్రీ దేవిగా అలంకరించారు. ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆలయానికి చేరుకోవడంతో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివకుమార్ ఆలయ అధ్యక్షుడు వాసా ఈశ్వరయ్య తో పాటు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.

**అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు**
**వెల్దండ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బికుమాండ్ల శ్రీనివాస్ తేజస్విని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన చేశారు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులు తల్లోజు ఆచారి గారు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ గారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన దంపతులను ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, పూరి వజ్ర లింగం, పూరి ఎర్ర వజ్ర లింగం, జిల్లా మహాసభ ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, పూరి రమేష్, నాయకులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.



**దుర్గామాత, అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం**
**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 24 జనంసాక్షి**



వనపర్తి పట్టణం పాత బజార్ లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవి శరణ్య నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని దాదాపుగా 30 మంది భవాని మాల స్వీకరించారు. కమిటీ సభ్యులు భవాని దీక్ష భక్తులు కాలనీవాసులు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**వరాహ అవతారంలో వేంకటేశ్వరస్వామి**



**మక్తల్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి 60వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మూడవ రోజు స్వామి వారు వారాహ అవతారంపై లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త శ్యామ్ సుందర్ జోషి, సభ్యులు టీవీ చారి, కరణం గోవిందరావు, సురేంద్ర చారి, విద్యాసాగర్, నరేందర్, మఠం వాదిరాజ్, హన్మేశాచారి శ్రీకాంత్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పల్లె ప్రజలు**





**రాజాపూర్, సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మండల పరిధిలోని పలు గ్రామాలలో దుర్గమాత శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి మొదలయ్యాయి. మొదటి రోజు బాలా త్రిపురసుందరి దేవిగా, రెండవ రోజు గాయత్రి దేవిగా, మూడవరోజు అన్నపూర్ణ దేవిగా అలంకరణలు చేసి అంగ రంగవైభవంగా పూజలు నిర్వహిస్తూ, మహిళాలు కోలా టాలు ఆడుతూ పల్లెల్లో ఆటపాటలతో ఆనందంగా శరన్న వరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. రంగారెడ్డి గూడ గ్రామంలో దుర్గమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో మహిళాలు పాల్గొన్నారు.


**శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనం**



**మల్దకల్ సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మండల కేంద్రంలోనిదసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజు మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో అమ్మ వారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రావణ్ విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు దామ నరేష్,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు**
**- దేవాలయ ట్రస్ట్ చైర్మన్ పొడర్ జూలూరు రమేష్ బాబు**









**కల్వకుర్తి సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :** కల్వకుర్తి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న పూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. చేయుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 50 మంది రక్త దానం చేసారు. ఆదే విధంగా జేఎస్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకుందని తెలిపారు. అనంతరం పెద్ద మంగళహారతి, భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహిం చినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడారు. ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు.

**వైభవంగా రాఘవేంద్ర కాలనీ 2లో**
**శ్రీ అన్నపూర్ణ మాతకు ప్రత్యేక పూజలు**



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 24(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2లలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా 3వ రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణతో పూజలు వేదమూర్తులైన బ్రాహ్మణు లచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య వైభవంగా బుధవారం నాడు నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరిం చారు. పూజారి జి.శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా వేద మంత్రాల మధ్య వావిరాల లక్ష్మయ్య రేనమ్మ దంపతులు, రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యువత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి, భక్తులకు వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కాలనీ మహిళలు సామూహికంగా కుంకు మార్చన నిర్వహించి బతకమ్మ ఆటలు పాటలు సంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా భక్తీశ్రద్ధలతో చాటారు. కాలనీవాసులు, పాలమూరు శివ, సాయితేజ, శ్యామల, శారద, సువర్ణ, రాధికగౌడ్, కవిత, నాగమణి, యాదమ్మ, ఇందిరమ్మ, కందికొండ గీత, ఎల్ వేణు గౌడ్, ఉదయ్ కిరణ్, శ్రీనివాసులు, చిన్నయ్య మహిళలు చిన్నారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అట్టహాసంగా అన్నదాన ప్రసాద వితరణ









**పాపన్నపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
సంస్థాన్ పాపన్నపేట లో దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి వైభవంగా జరుగుతున్నాయి. గ్రామ భారాస మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అర్చకులు విశ్వనాథం, నవీన్ శర్మలు మాతకు ప్రత్యేక పూజలు చేశారు. యువసేన యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నీలాగైనీ ప్రాంతంలో సందడి నెలకొంది.

**అన్నపూర్ణ దేవిగా దర్శనం**
**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 24:**
చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయంలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి నవరాత్రులలో భాగంగా మూడవ రోజు భక్తులకు దుర్గ మాత అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త తదితరులు పాల్గొన్నారు.

**అన్నపూర్ణ దేవిగా వనదుర్గమ్మ**
**పాపన్నపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. వనదుర్గమ్మను అన్నపూర్ణ దేవి (చంద్రఘంటా) రూపంలో అలంకరించారు. రాజగోపురంలో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. అర్చకులు గోకుల్ షెడ్ లో మాతకు విశేష పూజలు చేపట్టారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంది రమ్మ గృహ లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదా రురాలు యాదమ్మతో మాట్లాడుతూ ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకు న్నారని కలెక్టర్ అడిగారు. 446 చదరపు అడుగు లలో నిర్మాణం చేసుకుంటున్నట్లు లబ్దిదారురాలు తెలిపారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా? అని కలెక్టర్ అడిగారు. రెండు సార్లు వచ్చినట్లు తెలిపారు. ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడిగారు. 12 లక్షలు అవుతుందని ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన డిజైన్ ప్రకారం నిర్మించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇసుక ఉచితంగా సరఫరా చేస్తుందని, తొందర గా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం బిల్లు లు దశలవారీగా చెల్లిస్తుందని తెలిపారు. యాద మ్మ ఇంటిని పరిశీలించి అక్కడి నుండి లబ్ధిదారు లు అంజమ్మ ఇంటి దగ్గరికి వెళ్లడంతో ఇప్పటి వరకు మాకు బేస్మెంట్ కంప్లీట్ అయింది డబ్బు లు రాలేదు అని కలెక్టర్ కు తెలిపారు. పంచా యతీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించాలని తెలిపారు. అలి వేలమ్మ ఇంటి దగ్గరికి చేరుకుని స్లాబ్ వరకు పూర్తిగా అయినా ఇంటి నిర్మాణంను కలెక్టర్ పరిశీలించారు. బిల్లులు వచ్చాయా? అని అడిగారు ఇప్పటివరకు 2 బిల్లులు పడ్డాయి, మూడవ బిల్లు రాలేదు అని ఆమె కలెక్టర్ కు తెలిపారు ఇల్లు ఎవరు కడుతున్నారు ఏ మేస్త్రి కడుతున్నారని కలెక్టర్ అడిగారు. నా ఇల్లు నేనే కట్టుకుంటున్నా అని లబ్ధిదారురాలు చెప్పారు. మాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేశారు? ఇప్పటివరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం చేశారు? అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం కానీ ఇండ్లను త్వరగా ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ జేపీఎన్‌సి ఇంజనీరింగ్ కాలేజ్‌లో..

# ఉస్సాహంగా బతుకమ్మ సంబరాలు

### హాస్య నటుడు శివారెడ్డి సందడి



**మహబూబ్ నగర్, బ్యూరో సెప్టెంబర్ 24(జనం సాక్షి):**
జయప్రకాశ్ నారాయణ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఉస్సాహంగా, ఘనంగా జరిగాయి. బుధవారం జిల్లా కేంద్రం లో ఉన్న జేపీన్సీ కళాశాల ఛైర్మెన్ కే. ఎస్. రవికుమార్ అధ్యర్యంలో నిర్వహించిన వేడుకలకు ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. కళాశాల ప్రాంగణం రంగురంగుల పూలతో అలంకరించబడిన బతుకమ్మలతో కళకళలాడింది. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ నృత్యం చేశారు. ఈ వేడుకలో శివారెడ్డి కూడా విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేసి వారిని ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన శైలిని, వారి సంస్కృతి, సంప్రదాయా లను ప్రతిబింబిస్తుంది అని అన్నారు.సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, మన సంస్కృతిని, సంప్రదాయాలను విస్మరించకూడదని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల యాజమాన్యం శివారెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు.

**బతుకమ్మ పండుగ విశేషాలు**



బతుకమ్మ పండుగ తెలంగాణలో తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకునే పూల పండుగ. ఇది ప్రకృతికి, జీవితానికి ఉన్న సంబంధాన్ని, గౌరవాన్ని తెలియజేస్తుంది. ఈ పండుగలో వివిధ రకాల పూలను (గునుగు, తంగేడు, బంతి, చామంతి, మొదలైనవి) ఒకదానిపై ఒకటి పేర్చి, కోవెల ఆకారంలో అందమైన బతుకమ్మలను తయారు చేస్తారు అని చెప్పారు. ఈ పండుగ స్త్రీలకు ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగను ప్రధానంగా మహిళలు జరుపుకుంటారన్నారు. కొత్త పెళ్లి కూతుళ్లు అత్తవారింటికి వచ్చిన తరువాత జరుపుకునే మొదటి పండుగ ఇదే కావడం విశేషం అని తెలిపారు. బతుకమ్మ అంటే 'బతుకుంఅమ్మ' అని అర్థం. బతుకమ్మను పార్వతీ దేవి రూపంగా భావిస్తారు. ఈ పండుగ సందర్భంగా బతుకమ్మను పూజించడం ద్వారా తమ జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని కోరుకుంటారుఅని అన్నారు. తొమ్మిది రోజుల పాటు పూజించిన తరువాత, చివరి రోజున (సద్దుల బతుకమ్మ) బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి సమీపంలోని నది, చెరువు లేదా వాగులో నిమజ్జనం చేస్తారు. దీనివల్ల పూలు, వాటిలోని గింజలు నీటిలో కలిసిపోయి పర్యావరణానికి మేలు చేస్తాయని నమ్ముతారని అన్నారు. కళాశాల సెక్రటరీ డైరెక్టర్ అశోక్, ప్రిన్సిపాల్ కృషణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె సంస్కృతికి చిహ్నాం బతుకమ్మ పండగ



### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 24 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రజల పల్లె సంస్కృతికి చిహ్నాం బతుకమ్మ పండగ అని వనపర్తి జిల్లాలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం ఐ.డి. ఒ.సి ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు పూజలు చేసి ప్రారంభోత్సవం చేశారు.మహిళలు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలకు తీరొక్క పూవులను సేకరించి ఒక్కొ పువ్వును అలంకారంగా పేర్చి మధ్యలో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను కూర్చోపెట్టి మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారని అన్నారు. ఐ.డి.ఓ. సి ప్రాంగణంలో ప్రతి రోజు కొన్ని ప్రభుత్వ శాఖల ద్వారా బతుకమ్మ వేడు కలో పాల్గొంటారని, సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ వేడుకలను పాలి టెక్నిక్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించి ట్యాంక్ బండ్ లో నిమజ్జనం చేసే విధంగా ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలను జిల్లాలోని మహిళలు స్వచ్ఛందంగా వచ్చి వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరారు. కలెక్టర్ బతుకమ్మకు పూజలు చేసిన అనంతరం మహిళలు బొడ్డెమ్మలు వేసి ఆడారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, అధికారులు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**వైభవంగా నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ వేడుకలు**

**చేర్యాల సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :**
చేర్యాల మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా అత్యంత వైభవంగా నాలుగవ రోజు బుధవారం నాన బియ్యం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల తంగేడు పూలు, గుణగపూలు, బంతిపూలు, చామంతి పూలు నాలుగు రకాల పూలు తీసుకొచ్చి నాలుగు అంతరాలుగా బతుకమ్మను పేర్చి సాయంత్రం బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ అడపడుచులందు ఆనందంతో ఉప్పొంగిపోయారు. అనంతరం చెరువు కెళ్ళి నిమజ్జనం చేశారు. పాలు, బెల్లం, నానబెట్టిన బియ్యం తో తయారుచేసిన ప్రసాదాన్ని ఆరగించారు. అనంతరం ఇంటికి తిరిగి వస్తూ మా ఇంటికిరా గౌరమ్మ మళ్ళీరా గౌరమ్మ అంటూ పాటలు పాడుతూ ఇంటికి చేరుకున్నారు.

**పాలమూరు విశ్వవిద్యాలయం విద్యార్థుల బతుకమ్మ వేడుకలు**



**మహబూబ్ నగర్ బ్యూరో 24 (జనం సాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి పాలమూరు శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో కళాశాల విద్యార్థులు బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బొడ్డెమ్మలతో, కొలాటాలతో ఆడి, పాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పాలమూరు యూనివర్సిటీ అకాడమిక్ ఆడిట్ సెల్ జాయి ంట్ డైరెక్టర్ డా.ఎస్.విజయలక్ష్మి బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను, రజాకర్ పాలన విధానాన్ని తెలిజేశారు. పాలమూరు జిల్లా ప్రముఖ్ డా.ఎన్.వేణు, నగర ఉపాధ్యక్షులు డా. సురేష్, స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కో-కన్వీనర్ క్రిష్ణ కుమార్, జిల్లా కన్వీనర్ సౌమ్య, నగర కార్యదర్శి శివ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివ తదితరులు పాల్గొన్నారు.





# మెదక్ పట్టణ అభివృద్ధికి రూ. 37 కోట్లు

### - అదనంగా మరో రూ.15 కోట్లు మంజూరు
### - ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్



**మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**
మెదక్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా 37 కోట్లు మంజూరు చేసింది అని ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మెదక్ అబివృద్ధికి నోచుకోలేదు అని,ప్రస్తుత ప్రజాప్రభుత్వంలో మెదక్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో రహదారులు, కాలువలు, నీటి సౌకర్యాలు, వీధి లైట్లు, మౌలిక వసతులను సమకూర్చే అవకాశం ఉందని తెలిపారు. అదేకాకుండా మెదక్ అభివృద్ధి కోసం అదనంగా 15 కోట్లు సైతం కేటాయించినట్లు ఎంఎల్ఏ రోహిత్ ప్రకటించారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్టోబర్ 20 నుండి నవంబర్ 7 వరకు కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు



అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మో త్సవాల ఏర్పాట్ల విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డితో కలిసి సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా బాద్యతగా సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.జిల్లా ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ జాతరలో బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ నియంత్రణ ఏర్పాట్లు పోలీస్ శాఖ ద్వార నిర్వహించనున్నట్లు తెలిపారు.షి టీమ్ లను,మఫ్టీ టీమ్ లను ఏర్పాటు చేసి దొంగా తనాలు జరగకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు.

# పెబ్బేరు పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్ల మంజూరు

**రూపురేఖలు మారనున్న పెబ్బేరు పట్టణం - ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ - జీవో 254 ప్రకారం నిధులను విడుదల**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 24 జనంసాక్షి**
పెబ్బేరు పట్టణ అభివృద్ధికి 15 కోట్ల మంజూరు చేస్తు ,జీవో 254 ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధుల మంజూరీకి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణం రూపు రేఖలు మారనున్నాయని, పెబ్బేరు పట్టణంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,పార్కుల నిర్మాణం, పట్టణంలోని కూడళ్ల అభివృద్ధితో పాటు, పట్ట ణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు ము న్సిపల్ నిధుల నుంచి రూ.15 కోట్ల మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఈ నిధుల మంజూరీకి సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజ నర్సింహ , జిల్లా మంత్రులు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



# విజయవంతంగా ముగిసిన పల్గుతండాలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్

**వెల్దండ సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలోని పల్గు తాండ గ్రామంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యం లో మొబైల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపుకు దాదాపు 250 మందికిపైగా విజయ వంతంగా ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి-మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేం దర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఉచిత ఆరోగ్య సేవలు చేరే వరకు ఈ మెడికల్ క్యాంపులు కొనసాగు తాయని, ప్రజల అభివృద్ధి, ఆరోగ్య రక్షణ కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుం టుందని మారు మూల గ్రామాల ప్రజలకు కూడా ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తూ, ప్రతి అందరికి వైద్య పరీక్షల నిర్వహ ణతో వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ,ఆరోగ్యవంతమైన కల్వకుర్తి గా చూడడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అని తెలియ జేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో దాదాపు మొత్తం లక్షమంది కి ఈ పరీక్షలు చేయడమే నా ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక నాయకులు శంకర్ కొండ తండా మాజీ సర్పంచ్ నారాయణ,మాజీ ఉప సర్పంచ్ రవీందర్, సీనియర్ నాయకులు రమేష్ నాయక్ ,గేమ్యా, బిచ్యానాయక్ ,రాజు, జీవుల, హర్యా, భాస్కర్, రఘు,సాయి,నరసింహ,గోప్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ చెక్కుల అందజేత



**మెదక్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**
మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం ఏటిగడ్డ మాందాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎంఆర్ నిరు పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కౌడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మల్ల గౌడ్, రాజా గౌడ్, విజయేందర్ రెడ్డి, నాయకుడు రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

**మొగుడంపల్లి, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** మండల పరిధిలోని కాంజామాల్పూర్ గ్రామం లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మా ణానికి భూమి పూజ చేశారు. ఈజిఎస్ నిధుల తో నూతన భవన నిర్మాణం చేపట్టను న్నట్లు తెలిపారు. ఎంపీడీవో మహేష్, పంచా యతీ కార్యదర్శి సంతోష్, మండల పార్టీ అధ్యక్షుడు మక్సుద్, గ్రామ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల బ్రహ్మానందరెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.



# పేదింటి బిడ్డ అఖిలకు ఎంబిబిఎస్ సీటు

**గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



**వీపనగండ్ల సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో పంచర్ షాప్ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న రాజు వెంకటేశ్వరమ్మ దంపతుల కూతురు అఖిల నీట్ పరీక్షలో 402 మార్కులు సాధించి వనపర్తి మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఒక పేదింటి ఆడబిడ్డ గొప్ప చదువులు చదివిందని అఖిలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల రైతు కమిటీ అధ్యక్షుడు పోతుల వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి యం కృష్ణయ్య కోశాధికారి ఆవుల నారాయణ, ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య, కత్తి నర్సింహ, కమిటీ సభ్యులు మునిగొండ గోపి, సూర్యనారాయణ, పెబ్బేటి మహేష్, మీసాల నారాయణ, విష్ణు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీని విజయవంతం చేయండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 29న నిర్వహించ తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని బంజారా నాయకులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీకి సంబంధించిన గోడపత్రికలను బంజారా నాయకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్ర జరుగుతుందని ఇది లంబాడీల హక్కులకు పూర్తిగా విరుద్ధమ న్నారు. ఆర్థికంగా రాజకీయంగా వెనకబడిన లంబాడీలు అన్ని రంగాల్లో రాణించా లంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల సంక్షేమం కోసం మరికొన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసేలా కుట్ర జరిగితే సహించేది లేదని... తమ హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతా మన్నారు. లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీని నారాయణపేట జిల్లాలోని గిరిజ నులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బంజారా నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంజీరా తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తం

**- కొల్చారం ఎస్సై మొహీనుద్దీన్**



**మెదక్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** సింగూరు నుంచి దిగువకు నీరు విడుదల చేసినందున మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం కొల్చారం ఎస్సై మొహీనుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు నుండి సుమారు 70 క్యూసెక్కుల నీరు దిగువకు పెంచడం జరుగుతుందని, నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారని, దీంతో మంజీరా గ్రామాల ప్రజలు, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపర్లు, చేపల వేటకు వెళ్లేవారు మంజీరా నది వైపు వెళ్ళకూడదని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున మండలంలోని మంజీరా తీర గ్రామాల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని, మంజీరా నది వైపు వరద ఉధృతితగ్గేవరకు వెళ్లొద్దని ఈ సందర్భంగా కొల్చారం ఎస్సై మొహినుద్దీన్ తెలిపారు.

# గర్భిణులు సమతుల ఆహారం తీసుకోవాలి

**తూప్రాన్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**
గర్భిణీలు సరైన సమతుల పోషకాహారం తీసుకోవాలని సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమర్ సింగ్ తెలిపారు తూప్రాన్ మండల పరిధిలోని తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ నందు పోషణ మాసం సందర్భంగా ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో తృణధా న్యాలు, ఆకుకూరలు, గ్రామాలలో స్థానికంగా దొరికే పండ్లు మొదలగు ఫుడ్ ఐటమ్స్ డిస్ప్లే పెట్టి వీటి ప్రాముఖ్యత గర్భవతులకు తెలియజేశారు. గర్భిణీ తల్లి సరైన సమతుల పోషకాహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన అందరి తోటి పోషణమా ప్రతిజ్ఞ చేయించారు.







## కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోటాపోటీగా పాలాభిషేకాలు

- చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్లు విడుదల

**చేర్యాల సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్లు విడుదల చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడంతోనే నిధులు విడుదల చేశారని స్థానిక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పల్లా కి పాలాభిషేకాలు చేశారు. స్థానిక మున్సిపాలిటీలో గత కొంతకాలంగా అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తే ఇరు పార్టీల నాయకులు పోటాపోటీగా పాలాభిషేకాలు చేస్తుండడంతో ప్రజలందరూ వింతగా చూస్తున్నారు. ఇప్పటికైనా పార్టీలకు అతీతంగా చేర్యాల ప్రాంతాన్ని అభివృద్ధి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## గౌటాన్ భూముల హద్దులు నిర్ధారించాలి



**శివ్వంపేట సెప్టెంబర్ 24 జనంసాక్షి :** మా గ్రామంలో ఉన్న గౌటాన్ భూములను సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తూ మండల పరిధిలోని మగ్దుంపూర్ గ్రామస్తులు బుధవారం శివ్వంపేట లోని తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ కమలాద్రినీ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 81 సర్వేనెంబర్ లో రెండు ఎకరాల 18 గుంటల భూమి, అలాగే 87 సర్వే నంబర్ లో 7 గుంటల గౌటాన్ భూమి ఉన్నది. ఈ భూమినీ రెవిన్యూ అధికారులు సర్వే చేపట్టి హద్దులు చూపెట్టాలని, అదేవిధంగా గ్రామం లో పానాది రోడ్లను తీయాలని వారు తహసీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య, గౌస్ పాషా, అశోక్, రాజు, శేఖర్, వెంకటేష్, బంగారయ్య, ప్రశాంత్, రమేష్, కిష్టమ్మ, వెంకటేష్, బంగారయ్య, నవీన్, మహేష్, అన్వర్, అప్సర్, సత్యనారాయణ, మల్లేశం, కుమార్, కిష్టయ్య, యాదగిరి, మహేష్ ఉన్నారు.

## అంధకారంలో గుడుపల్లి



**మొగుడంపల్లి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** మండల పరిధిలోని గుడుపల్లి గ్రామంలో అంధకారం నెలకొంది. కొన్ని రోజులుగా గ్రామంలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళలో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ ప్రత్యేక అధికారి నిర్లక్ష్యంతో గత కొన్ని రోజుల నుండి విద్యుత్ దీపాలు వెలగడం లేదు. ఎన్నిసార్లు పంచాయతీ అధి కారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవా లని గ్రామస్తులు కోరుతున్నారు. వీధి దీపాలతో పాటు పారిశుద్ధ్యం పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శికి వివరణ కోరగా వీధిలైట్ల గురించి పంచాయతీ కార్యదర్శి కి వివరణ కోరగా రెండు రోజుల్లో వీధిదీపాలు ఏర్పాటు చేస్తానని వివరణ ఇవ్వడం జరిగింది.

## ఆసుపత్రికి రావాల్సిన పరికరాల నివేదిక ఇవ్వండి

**తూప్రాన్ సెప్టెంబర్ 24( జనం సాక్షి):** ఆస్పత్రికి కావాల్సిన పరికరాల వేదిక తయారు చేసి ఇవ్వాలని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్లో మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటి అనంతరం సుపరిడెంట్ అమర్‌సింగ్ ఇతర డాక్టర్లతో మాట్లా డారు. హాస్పటల్‌కి కావాల్సిన ఇతర పరికరాలకోసం నివేదిక తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆయుష్మాన్ భారత్ ప్రధాన లక్ష్యం ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా నాయకులు జానకిరామ్ గౌడ్ మహేష్ గౌడ్ గౌడ్ జమాల్పూర్ నర్సోజి తూప్రాన్, చేగుంట,మనోహరాబాద్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీ జన్మదినం సందర్భంగా మొక్కనాటిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



## రైతు శ్రీకాంత్ రెడ్డి అందరికీ ఆదర్శం

ఉత్తమ ఆదర్శ రైతుగా శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం



**తూప్రాన్, సెప్టెంబర్ , 24( జనం సాక్షి) :** రైతు పండించిన పంటకు రైతుకు ధర నిర్ణయించే అధికారం కల్పించాలని లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి డిస్టిక్ మూల స్తంభం ఎల్‌సిఓజి చైర్మన్ ఐపిడిజి లైన్ ఘట్టమనేని బాబురావు తెలిపారు. బుధవారం నిజామా బాద్ జిల్లా బోధన్ మండలం రుద్రూర్లో జరిగిన లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదర్శ ఉత్తమ రైతు సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320–డి డిస్ట్రిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ ఉత్తమ రైతు సన్మాన మహోత్సవం లో తూప్రాన్ మండలానికి చెందిన శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. రైతులకే ఆదర్శంగా నిలిచిన శ్రీకాంత్ రెడ్డి జీవితం అందరికీ ప్రేరణ అని లయన్స్ సభ్యులు పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతుల కంటే భిన్నంగా నూతన పంట విధానాలను అవలంబిస్తూ, కూర గాయలు, పందిరి పంటలు సాగు చేసి అద్భుత ఫలితాలను సాధించారని హాజరైన అధికారులు, అతిథులు వివరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత బుచ్చిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ నేషనల్ డైరెక్టర్ లయన్ ఘంటమనేని బాబురావు మాట్లాడారు. రైతు పండించిన పంటకు ధర నిర్ణయించే అవకాశం కల్పించాలని సూచించారు. ఆదర్శంగా నిలిచిన ఎంతో మంది రైతులను "ఉత్తమ రైతు" పురస్కారాలతో సన్మానించారు. ఎండా వానా తేడా లేకుండా, మట్టిని దైవంగా భావించి శ్రమించే రైతన్న కష్టమే దేశానికి భరోసా అని అన్నారు. రైతు చెమట చుక్కలే అన్నం ముద్దలుగా మారుతు న్నాయి అని అన్నారు. సన్మానం అందుకున్న రైతులు తమ అనుభవాలను పంచుకునిసాంకేతికత, నీటి పొదుపు పద్ధతులు, సహకార వ్యవసాయం, సహజ ఎరువుల వినియోగం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా లయన్స్ సభ్యులు రైతు కుటుంబాల సంక్షేమం కోసం భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ మహోత్సవంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ రాజు ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు వివరించారు. ఇఫ్కో సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ ఎరువుల యాజమాన్య పద్ధతి, విత్తన యాజమాన్య పద్ధతి, తదితర అంశాలపై కూలంకుషంగా వివరించారు. లయన్ బసవేశ్వర్ రావు, లయన్ సి. హెచ్.ప్రకాష్ రావు, లయన్ సూర్యరాజు, లయన్ గాంధీని శ్రీనివాస్ రావు, లయన్ మామిడాల శ్రీనివాస్, లయన్ డీ. పెంటయ్య, లయన్ జనార్దన్ రెడ్డి, లయన్ ఈ.వీరేశం, లయన్ శ్యామ్ సుందర్ పహాడే, లయన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫిట్నెస్ స్టూడియో ప్రారంభం

**తూప్రాన్, సెప్టెంబర్ 24( జనం సాక్షి):** యువత అన్ని రంగాలలో ముందుకు పోయే విధానంలో భాగంగా శరీర దృఢత్వం కోసం వ్యాయామాలు ఎంతో దోహదపడతాయని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు తూప్రాన్ లో ఫిట్నెస్ స్టూడియో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు ప్రతిరోజు వ్యాయామం వల్ల మంచి ఆరోగ్యం శరీర దారుఢ్యం కలుగుతుందన్నారు. ఇందులో భాగంగా తూప్రాన్ పట్టణ కేంద్రంలో కూరగాయల సమీకృత భవన సమీపంలో ఫిట్నెస్ స్టూడియో ను నూతనంగా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. యజమాని మహల్దార్ వినోద్ కుమార్ శిక్షకుడిగా ప్రాతినిధ్యం వహిస్తూ నూతనంగా యువకులను తీర్చిదిద్దడానికి పట్టణంలో ఏర్పాటు చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



## ధ్యానం తోనే మానవాళికి నిజమైన ప్రశాంతత

- ప్రధాన నిర్వాహకులు గణేష్ - ఘనంగా శ్రీ చక్ర ధ్యాన మందిరం ప్రారంభం
- హాజరైన సుహాసిని రెడ్డి, భక్తులు





**శివ్వంపేట సెప్టెంబర్ 24 జనంసాక్షి:** ధ్యానం తోనే మానవాళికి నిజమైన ప్రశాంతత చేకూరుతుందని ధ్యాన మందిర ప్రధాన నిర్వాహకులు గణేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోనీ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ చక్ర ధ్యాన మందిరాన్ని బుధవారం మందిర ప్రధాన ప్రతినిధి గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహ కారంతో శ్రీ చక్ర పిరమిడ్ ఆకారంలో పత్రీజీ మహా శ్రీ చక్ర ధ్యాన్య మంది రాన్ని అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఒకేసారి 80 నుంచి 100కి పైగా ఒకేసారి ధ్యానం చేసుకునే విధంగా తెలంగాణలోనే అతిపెద్ద ధ్యాన మందిరం నిర్మించినట్లు ఆయన చెప్పారు. దీనికి అనుబంధంగా మరో నాలుగు పిరమిడ్ మందిరాలు వసతి కోసం గదులు సైతం ఉన్నాయని చెప్పారు. అంతకుముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బందారు గంగాధర్ లు ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయ నిర్వాహకులు గోలిపల్లి కవిత హనుమంత్ రెడ్డి దంపతు లు, మాజీ ఎంపిటిసి గోలిపల్లి సులోచన ధర్మారెడ్డి దంపతులు, నాయకులు మురళీధర్ రెడ్డి దేవాలయంలో ఉమా సమేత సంగమేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత శ్రీ చక్ర ధ్యాన మందిరం తోపా టు పాలరాతి శివుడి విగ్రహం, పత్రీజీ విగ్రహాల ఆవిష్కరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామారం నర్సింగరావు, నవీన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అల్లాడి వీరేశం, గుండా మల్లేష్, గురుస్వాములు రమణ, సురేష్, ఉపేందర్, సాగర్ రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, సాంబయ్య, ఆంజనేయులు తో పాటు జంట నగరాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

**– జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్**



**మహబూబ్‌నగర్ బ్యూరో. సెప్టెంబర్ 24(జనం సాక్షి):** జోగులాంబ జోన్– 7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ బుధవారం మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని మూసపేట పోలీస్ స్టేషన్, భూత్పూర్ సర్కిల్ ఆఫీస్, జడ్చర్ల టౌన్ పిఎస్, బాలానగర్ పోలీస్ స్టేషన్‌లను వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు క్రమశిక్షణతో, సమయపాలనతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని, తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, కేసుల దర్యాప్తు నాణ్యతపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, మూసపేట ఎస్ఐ వేణు, బాలానగర్ ఎస్ఐ లెనిన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నీళ్లు కొనుక్కోవాల్సి వస్తుంది?

**- ఎంపీడీవోతో మాట్లాడుతున్న గ్రామ నాయకులు**



**మానవపాడు, సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :** మానవపాడు మండల కేంద్రంలో.. తాగునీటి కోసం ప్రజలు గత ఐదు రోజులుగా తంటాలు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే.. ఐదు రోజులుగా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ఆగిపోవడంతో పాటు, స్థానిక మోటార్ల ద్వారా కూడా నీరు అందగా ఇళ్లలో బిందెలు కాళీ దర్శనమిస్తున్నాయి. బుధవారం ఉదయం మానవపాడు మండల ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న ప్రజలు ఎంపీడీవో రాఘవ, మిషన్ భగీరథ ఏఈ తేజ లకు తమ సమస్యలను చెబుతున్నారు. వర్షాకాలంలోనే ఇలా ఉంటే వేషంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడానికి భయమేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కనీసం కాలకృత్యాలకైనా నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని దాహం తీర్చుకోడానికి నీళ్లు కొనుక్కోవాల్సి వస్తుందని అని వాపోయారు. దసరా సెలవుల కారణంగా బంధువులు విద్యార్థులు గ్రామానికి రావడంతో సమస్య మరింతగా పెరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి మిషన్ భగీరథ మోటర్లు సక్రమంగా పని చేయకపోవడం వల్ల సమస్య తలెత్తిందని తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ప్రజలు శాంతించుకున్నట్లు తెలుస్తుంది.

## చేర్యాల పట్టణంలో పట్టపగలే నగదు దోపిడి



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 24 :** ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడపెట్టిన డబ్బులు బ్యాంక్ నుండి తీసుకొని వస్తు కురాగాయాల కొనుగోలు కోసం ఆగిన ఓ రైతు వద్ద నుండి నగదు దోపిడి జరిగిన సంఘటన చేర్యాల పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఆకునూరు గ్రామానికి చెందిన ఓ రైతు దంపతులు బ్యాంకులో నుంచి వారు పొదుపు చేసిన నగదును డ్రా చేసుకుని వారి ద్విచక్ర వాహనంపై వస్తు, మార్గమధ్యలో కూరగాయలు కొనుగోలు చేయడానికి బండి నిలిపి కూరగాయలు కొంటున్న సమయంలో ఇదే అదునుగా భావించిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బండిలో దాచిన 49 వేల రూపాయలు అపహరించి బైక్‌పై పరారయ్యారు. వృద్ధ దంపతులిద్దరూ ఇంటికి వెళ్లి చూసే సరికి డబ్బులు లేకపోవడంతో కంగారుపడి తిరిగి చేర్యాల పట్టణానికి వచ్చి కూరగాయల కోసం బండి నిలిపిన ప్రదేశంలో జరిగిన విషయాన్ని స్థానికులకు తెలుపగా సీసీ కెమెరాలు పరిశీలించగా, డబ్బులు దొంగిలించబడినట్లు గుర్తించి చేర్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై చేర్యాల ఎస్సై నవీన్ను వివరణ కోరగా గుర్తు తెలియని వ్యక్తులు డబ్బులు దొంగిలించారనే ఫిర్యాదు అందిందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**మెదక్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వసురాంతండా, వివిధ గ్రామాలలో వరి పంటలను బుధవారం కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పరిశీలించిన దానిలో కంకినాలి, మెడ వేరుపు, కాటుక తెగులు, వరి కాండం కుళ్ళు తెగులు గమనించడం జరిగిందని వారు తెలిపారు. ఒక ఎకరానికి ట్రై ఫ్లో సి స్లోబిన్, టేబుకానాలోలు 120 గ్రామ్స్ వాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె వి కె సైంటిస్ట్ రవి, ప్రతాప్ రెడ్డి, ఏవో, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## 'పౌష్టికాహారం తీసుకోవాలి'



**పాపన్నపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని పాపన్నపేట సెక్టర్ అంగన్వాడి సూపర్ వైజర్ మంజుల పేర్కొన్నారు. బుధవారం మల్లంపేట అంగన్వాడి కేంద్రంలో టీచర్ కవిత ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించగా పలువురు గర్భిణీలు పాల్గొన్నారు.

## యూరియాను అన్ని మండలాలకు సరఫరా చేయాలి


**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**జడ్చర్ల, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** జిల్లాకు వచ్చిన యూరియా స్టాక్ ను అన్ని మండలాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ గోడౌన్ కు వచ్చిన యూరియా రేక్‌లను కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు పరిశీలించారు. జిల్లాకు 529 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, రైతులకు ఇబ్బంది లేకుండా డీలర్ ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. మంగళవారం వచ్చిన 786 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలో అన్ని మండలాలలో పంపిణీ చేసినట్లు, రెండు రోజులుగా 1315 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా కు 4, 5 రోజుల్లో రానుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, స్టాక్ వచ్చిన విధంగా ఎప్పటికప్పుడు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేస్ వర్కర్లకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**శాసనసభ్యులు వంశీకృష్ణకి వినతి**

**అచ్చంపేట సెప్టెంబర్ 24 జనం సాక్షి :** తెలంగాణ ఆశ్రమ పాఠశాల డైలీ వేస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వీరి సమస్యలను పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ ఆశ్రమ పాఠశాల యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ మాట్లాడారు. ప్రభుత్వం వీళ్ళ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్, ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు పాల్గొన్నారు.



## పోరండ్ల కృష్ణమూర్తి ఆకస్మిక మరణం

**- మృతుడి కుటుంబానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సాయం**



**చేర్యాల సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రస్తుత టీఆర్ఎస్ పార్టీ నాయకులు పోరండ్ల కృష్ణమూర్తి (50) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తన కులవృత్తియైన ఇస్త్రీ షాపులో పని ముగించుకుని మంగళవారం రాత్రి ఇంటికి నడుచుకుంటూ వస్తున్న క్రమంలో డ్రైనేజీ పై మృత్యువుగా పడి ఉన్నాడు. బుధవారం తెల్లవారు జామున గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు పిడ్సు వ్యాధితో కింద పడిపోయి మృతి చెందినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం చేశారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు